సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

సోమవారం ၊ 5 ၊ ఫిబ్రవరి ၊ 2024



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం

రైతులకు యూరోపియన్ కీర దోస సాగు చక్కటి ప్రత్యామ్నాయ పంట. తక్కువ ఖర్చుతో తక్కువ కాలంలో దిగుబడి సాధించడం ఈ పంట ప్రత్యేకత. -8లో



నిత్య సహాయకారిణి లూర్దుమాత

లూర్దుమాత నిత్య సహాయకారిణి అని ప్రార్థించిన వారందరికీ ఆమె సాయం అందజేస్తుందని అమెరికాకు చెందిన పాస్టర్ ఆకుల ప్రసాద్, గుడిమె జేసుదాస్ అన్నారు. -8లో

గరిష్టం/కనిష్టం
34.8/20.9

వాతావరణం

జిల్లాలో ఆదివారం 20.9 – 34.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

– కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

నేడు 'ఎంఎల్‌హెచ్‌పీ'ల నియామక కౌన్సెలింగ్

కడప రూరల్: వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్–4 పరిధిలో సోమవారం కడపలోని ఐఎంఏ హాలులో ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్)/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ నియామకాల కౌన్సెలింగ్ చేపడుతున్నట్లు ఆ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రత్న కుమారి తెలిపారు. రాయలసీమ జిల్లా వ్యాప్తంగా మొత్తం 56 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారి జాబితాను హెచ్ఎంఎఫ్‌డబ్ల్యూ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. కడప మున్సిపల్ స్టేడియం వద్దగల ఐఎంఏ హాలులో ఉదయం 10 గంటలనుంచి జరిగే కౌన్సెలింగ్‌కు ఎంపికైన అభ్యర్థులు హాజరు కావాలన్నారు. ఇందుకు సంబంధించిన సమాచారం ఇప్పటికే అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందన్నారు.

తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేత



జోసఫ్‌కు పింఛన్ అందజేస్తున్న రమాదేవి

కమలాపురం: కమలాపురం పట్టణానికిచెందిన జోసఫ్ అనే వ్యక్తికి కమలాపురం 1వ వార్డు సచివాలయం వలంటీర్ రమాదేవి తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేశారు. జోసఫ్ డయాలసిస్ పేషెంట్. ఇటీవల తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ రమాదేవి ఆదివారం తిరుపతికి వెళ్లి జోసఫ్‌కు రూ.10వేల పింఛన్ డబ్బులు అందజేశారు. దీంతో జోసఫ్ కుటుంబ సభ్యులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజసేవలో స్కౌట్స్, గైడ్స్



మాట్లాడుతున్న గైడ్ కెప్టెన్ ప్రమీల

కడప స్పోర్ట్స్: సమాజంలో జిల్లా స్కౌట్స్, గైడ్స్ చక్కటి సేవలు అందిస్తున్నాయని బద్వేలు ఎంఈఓ, గైడ్ కెప్టెన్ ప్రమీల పేర్కొన్నారు. ఆదివారం కడప నగరం శంకరాపురంలోని హెజీమాడీ స్కౌట్స్, గైడ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో జిల్లా స్థాయి తృతీయ సోపాన్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం ద్వారా క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత పెరుగుతాయన్నారు. స్కౌట్స్, గైడ్స్‌లో తృతీయ సోపాన్ ఎంతో ముఖ్యమైనదన్నారు. తమిళనాడు నేషనల్ హెడ్ క్వార్టర్స్ నుంచి విచ్చేసిన కమల్ కన్నన్, స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ శ్రీనివాసరావు, జిల్లా శిక్షణ కమిషనర్ విజయ్‌కుమార్‌లు శిక్షణలో భాగంగా స్కౌట్స్ కేడెట్స్‌కు పలు అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి.వి. రమణయ్య, శివప్రసాద్, ఖాదర్‌బాషా, బాలసుందరం, వెంకట సుబ్బయ్య, గంగిరెడ్డి, సుబ్బరాయుడు, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లలతో ఉన్న ఈమె పేరు మూడే అరుణ. భర్త శ్రీను నాయక్. చేపలు పట్టేవారు. వారు మైదుకూరులో నివసిస్తున్నారు. వీరికి ముగ్గురు సంతానం. ఓ రోజు శ్రీనునాయక్ చేపలు పట్టడానికి వెళ్లారు. అక్కడ ఊహించని విధంగా నీళ్లలో పడి మృతి చెందాడు. దీంతో కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అలాంటి కుటుంబంలో వైఎస్సార్ బీమా పథకం వెలుగులు నింపింది. తనకు అధికారులు వైఎస్సార్ బీమా కింద రూ 5 లక్షలు ఇచ్చారని అరుణ తెలిపింది. ప్రభుత్వం తన కుటుంబానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపింది.



ఈమె పేరు మాండ్ల వరలక్ష్మి. కూలీ పనికి వెళుతుంది. భర్త శివప్రసాద్ హమాలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. వీరిది రాజుపాళెం మండలం. వీరికి ఇద్దరు సంతానం. శివప్రసాద్ ప్రమాదంలో మరణించారు. దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఈ తరుణంలో ఆ కుటుంబంలో వైఎస్సార్ బీమా పథకం కొండంత అండగా నిలిచింది. నామినీగా ఉన్న వరలక్ష్మికి ప్రభుత్వం రూ 5 లక్షలను అందజేసింది. దీంతో ఆ కుటుంబానికి ఊరట లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఆమె తెలిపింది.




ఈమె పేరు గోవిందు శ్యామల. కూలీ పనులకు వెళుతుంది. భర్త పేరు లక్ష్మయ్య. మగ్గం పని చేసేవారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. వీరిది మూద్దనూరు మండలం. ఒక రోజు పొలంలో గడ్డి కోస్తుండగా లక్ష్మయ్యను పాము కాటుతో చనిపోయారు. దీంతో ఆ కుటుంబం తీవ్ర మానసిక క్షోభకు గురైంది. ఈ నేపథ్యంలో నామినీగా ఉన్న లక్ష్మయ్య భార్య శ్యామలకు బీమా కింద రూ 5 లక్షలు వచ్చింది. బీమా కారణంగా తనకు ఆర్థిక సహాయం కలిగిందని, ప్రభుత్వం తమ కుటుంబానికి పెద్ద దిక్కులా నిలిచినందుకు సంతోషం వ్యక్తం చేసింది.

దిగులు తీర్చి.. ధీమానిచ్చి

జీవన ప్రయాణంలో అన్ని వైపుల నుంచి అదృష్టం కలిసొస్తే జీవితం సాఫీగా సాగిపోతుంది. పొరపాటున ఊహించని సంఘటన ఏదైనా జరిగి, కుటుంబాన్ని పోషించే వ్యక్తి ప్రాణాలు వదిలితే ఆ కుటుంబం ఛిన్నాభిన్నం అవుతుంది. అదే నిరుపేదల పరిస్థితైతే వర్ణణాతీతం. అలాంటి పేద కుటుంబాల దిగులు తీర్చి ధీమా నిస్తోంది వైఎస్సార్ బీమా పథకం. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేదల కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పిస్తోంది.





- ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి రూ.5 లక్షలు
- జిల్లాలో 566 కుటుంబాలకు రూ.9.06 కోట్ల ప్రయోజనం
- బాధితులకు ఆసరాగా నిలుస్తున్న వైఎస్సార్ బీమా పథకం

కడప రూరల్: పేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. అనుకోని విధంగా ప్రమాదం జరిగినపుడు ఎవరూ ఆదుకోరనే భయాన్ని పోగొట్టారు. దీంతో నిరుపేదలకు భరోసా లభించింది. ప్రభుత్వం 2020 అక్టోబరు 22న రాష్ట్రంలో వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. తెల్లరేషన్ కార్డు కలిగిన 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వయస్సు వరకు ప్రజలందరూ ఈ పథకానికి అర్హులు. ప్రమాదవశాత్తు మరణించినా, వృద్ధాప్య తదితర సహజ కారణాలతో మృతిచెందినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా ఈ పథకం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థికసాయం లభిస్తుంది. కుటుంబంలో నామినీగా ఉన్న వ్యక్తికి బీమా నగదు అందుతుంది. ఆ ప్రకారం ఏదైనా ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షలు, 18–50 ఏళ్లలోపు సహజ మరణం పొందిన వారికి రూ. లక్ష ఆర్థికసాయం అందుతుంది. తక్షణ సాయంగా దహన సంస్కారాలకు రూ. 10 వేలను అందజేస్తారు.

566 కుటుంబాలకు ప్రయోజనం

జిల్లా వ్యాప్తంగా గత ఏడాది జులై నుంచి ఇప్పటివరకు వైఎస్సార్ బీమా కింద సహజ మరణాలకు సంబంధించి 572 నమోదయ్యాయి. అందులో ఒకరికి రూ. ఒక లక్ష చొప్పున 481 కుటుంబాలకు ప్రభుత్వం మొత్తం రూ 4.81 కోట్లు బీమా సొమ్మును అందజేసింది. అలాగే వివిధ ప్రమాదాల్లో 111 మంది మృత్యువాతపడగా, అందులో ఒకరికి రూ 5 లక్షల చొప్పున 85 మందికి మొత్తం 4.25 కోట్ల బీమా సొమ్ము లభించింది. మొత్తం 683 మందికిగాను 566 కుటుంబాలకు చెందిన నామినీలకు మొత్తం రూ.9.06 కోట్ల ప్రయోజనం చేకూరింది. బీమాకు సంబంధించిన పత్రాలను సమర్పించిన 21 రోజుల్లోపే ప్రభుత్వం నామినీ ఖాతాలకు సొమ్మును జమ చేయడం ప్రశంసనీయం. దీంతో బాధిత కుటుంబాలకు దిగులు తీర్చి బీమా ద్వారా ధీమాను కలిగించినట్లైంది. ఈ పథకం అమలు పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వైఎస్సార్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి



తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలంతా వైఎస్సార్ బీమా పథకానికి అర్హులు. సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. ఇంటి పెద్దకు ఏమైనా జరిగితే నిబంధనల ప్రకారం అన్ని పత్రాలను సమర్పించిన 21 రోజుల్లోనే నామినీకి క్లెయిమ్‌ను అందజేస్తాం. ప్రభుత్వం ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తోంది.

– ఆనంద్ నాయక్, ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

నిరుద్యోగ యువతకు శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్: నిరుద్యోగ యువతీ యువకులకు కీట్స్ ట్రస్టు ఆధ్వర్యంలో నంది గామలో హెల్త్‌కేర్ కౌన్సిలర్, కో ఆర్డినేటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నామని అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ, పీజీ కలిగిన వారు 19–30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు 90004 87423 నంబరులో సంప్రదించాలన్నారు.

క్రికెట్ పోటీ విజేత సుశాంత్ లెవెన్



ట్రోఫీ అందుకుంటున్న విజేత జట్టు

మైదుకూరు: మైదుకూరు పట్టణంలో 'మైదుకూరు క్రికెట్ క్లబ్', గణేష్ రాయల్స్ ఆధ్వర్యంలో జనవరి 21 నుంచి నిర్వహించిన ఉమ్మడి వైఎస్సార్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఎంసీసీ క్రికెట్ ట్రోఫీని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సుశాంత్ లెవెన్ జట్టు కైవసం చేసుకుంది. ఉమ్మడి వైఎస్సార్ జిల్లా నుంచి 36 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ప్రొద్దుటూరుకు చెందిన సువాంత్ ఎలెవెన్ జట్టు, మైదుకూరు డ్రింకర్స్ లెవెన్ జట్టు ఫైనల్‌కు చేరాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రొద్దుటూరు సుశాంత్ లెవెన్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేత జట్టుకు రూ.50,116 మైదుకూరు ఆర్యవైశ్యసభభ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్ గుప్త అందించగా, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ ఏపీ రవీంద్ర అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన మైదుకూరు డ్రింకర్స్ లెవెన్ జట్టుకు ధనపాల సందీప్ రాయల్ రూ.30,116 అందించారు. మైదుకూరు క్రికెట్ క్లబ్ ప్రతినిధులు, పోటీల నిర్వాహకులు సునీల్, నారాయణ, గోవిందు, గంగులు, రాజా, బాష, జస్వంత్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణ



ప్రకృతివ్యవసాయ క్షేత్రంలో నమూనాను పరిశీలిస్తున్న జర్మన్ బృందం సభ్యులు

పులివెందుల రూరల్: రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం అమలు చేసే విషయంలో ప్రభుత్వం, అధికారులు, రైతులు చిత్తశుద్ధితో ఉన్నారని జర్మన్ ప్రభుత్వ ప్రతినిధి బృందం పేర్కొంది. బృందంలోని సభ్యులు ఆదివారం పట్టంణలోని ఏపీ కార్ల్ పశుపరిశోధన కేంద్రంలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందించవచ్చని తెలిపారు. వర్షాధార ప్రాంతాల్లో కూడా ఏడాది పొడవునా పంటలు పండించడం వల్ల రైతులకు ఆర్థిక ప్రయోజనాలు కలగడమేకాక వాతావరణంలో కూడా మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఏపీలో అమలవుతున్న ఆగ్రో ఎకాలజీ కార్యక్రమాలను పరిశీలించి బలోపేతం చేసే ప్రణాళికలను రూపొందించడం కోసం రాష్ట్రంలో పర్యటిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం పులివెందులలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్ సందర్శించారు. జర్మన్ కంపెనీ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీక్రిస్టోఫ్, సీనియర్ పాలసీ ఆఫీసర్అలెగ్జాండర్ లింగెంతాల్, కేఎఫ్ డబ్ల్యూ కంట్రీ మేనేజర్ శ్రీజో ష్కాగ్రేవ్, సీనియర్ సెక్టార్ స్పెషలిస్ట్ శ్రీమతి ,సంగీత అగర్వాల్,చేంజ్ అండ్ బయోడైవర్సిటి విభాగం క్లస్టర్ కోఆర్డినేటర్ మొహమ్మద్.ఎల్–ఖవాద్, న్యాచురల్ రిసోర్స్ మేనేజర్ రాజీవ్ ఆహల్ పాల్గొన్నారు.

- అంతర్జాతీయ ప్రతినిధి బృందం సభ్యులు ఆదివారం అకాడమీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రాంగణం పరిధిలో రూపొందించిన ఏ గ్రేడ్ ఏటీఎం, డీపీఎం, 5 అంతస్తుల నమూనా క్షేత్రాలను సందర్శించారు.
- రైతు శాస్త్రవేత్తలు ప్రతినెలా తమ పొలం ద్వారా ఎకరాకు రూ.50 వేలు సంపాదించాలని రైతు సాధికార సంస్థ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ అన్నారు. రైతు శాస్త్రవేత్తలు రైతులకు దిక్సూచిగా నిలవాలన్నారు. కారక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ థిమాటిక్ లీడ్ జాకీర్,, లీడ్‌లు, సుధాకర్,సురేష్, ప్రాజెక్టు మేనేజర్ స్వాతి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్‌ను సత్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల టౌన్ : ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం వైఎస్ జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రోటరీపురం సమీపంలోని శ్రీవాసవీ కల్యాణమండపంలో వైఎస్సార్ జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా కొత్త రవి కుమార్, ప్రధాన కార్యదర్శిగా మిట్టా శ్రీహరి, కోశాధికారిగా కాంబోజి గంగాధర్‌ల ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎంపీకి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పులివెందులలో ఆర్యవైశ్యులు వైఎస్ కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నారన్నారు. వారి సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం తనవంతు కృషి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన వారికి అభినందనలు తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలతో మమేకమయ్యారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మెన్ చిన్నప్ప, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్‌గంగాధర్ రెడ్డి, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్నపల్లె కిషోర్, శ్రీరంగనాథస్వామి, అంకాలమ్మ ఆలయ చైర్మెన్‌లు సుధకర్ రెడ్డి, నాగేంద్రప్రసాద్, మాజీ ఆలయ చైర్మెన్‌లు పబ్బతి నారాయణ, యార్వ వెంకటసుబ్బయ్య, మిట్టా కరుణాకర్, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య సంఘ జిల్లా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో యాదవులకు వైభోగం



సంఘీభావం వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు



కార్యక్రమానికి హాజరైన యాదవ సామాజిక వర్గీయులు

- బీసీలకు చంద్రబాబు ఒరగబెట్టింది ఏమీ లేదు
- యాదవుల ఆత్మీయ మహాసభలో వక్తలు

కడప కార్పొరేషన్: జగనన్న ప్రభుత్వంలో యాదవులకు వైభోగం నడుస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప నగర శివార్లలోని డీఎస్ఆర్ కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అధ్యక్షతన కమలాపురం నియోజకవర్గ యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి బీసీలు వెన్నముక వంటి వారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో సామాజిక న్యాయం ఎవరూ అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 70 శాతం మంత్రి పదవులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారికి దక్కగా, పదిమంది బీసీ మంత్రులు ఉన్నారన్నారు. నలుగురు బీసీలను రాష్ట్రం నుంచి రాజ్యసభకు పంపితే, అందులో ఇద్దరు యాదవులు ఉండడం విశేషమన్నారు. రాబోయే ఎన్నికలకు ప్రస్తుతం ఇస్తున్న సీట్లలో కూడా రెండు ఎంపీ, మూడు ఎమ్మెల్యే సీట్లు యాదవులకు ఇవ్వబోతున్నారన్నారు. గతంలో ఎన్టీఆర్‌ను చూసే బీసీలు టీడీపీ వైపు మొగ్గుచూపారేతప్ప చంద్రబాబును చూసి కాదన్నారు. చంద్రబాబు పాలనలో బీసీలకు కులాల వారీగా పనిముట్లు ఇచ్చి వారిని ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 90 వేల మంది బీసీలకు పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమైందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును బీసీలు నమ్మరాదని, జగనే మా నమ్మకం, జగనే మా భవిష్యత్తు అని నిరూపించాలన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు మాట్లాడుతూ అట్టడుగునున్న బీసీ వర్గాలను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు ఏ ఒక్క బీసీని రాజ్యసభకు నామినేట్ చేయలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలసంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 124 సార్లు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగదు జమ చేశారని, ప్రజలు రెండుసార్లు బటన్‌నొక్కి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు గొర్రెలు, బర్రెలు కాచుకునే వారిని చట్టసభలకు పంపాలని అవహేళన చేస్తే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను చట్టసభలకు పంపి వారి సమస్యలపై వారే మాట్లాడేలా చేశారన్నారు. గొల్లసన్నిధి ద్వారా తిరుమల వెంకటేశ్వరస్వామి తొలి దర్శనం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి యాదవులంతా అండగా నిలబడాలని కోరారు. ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ బీసీలంటే సేవకులు కాదు...పాలకులని సీఎం వైఎస్ జగన్ నిరూపించి దేశంలో తొలిసారిగా కులగణన చేపట్టారని తెలిపారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీలకు 14 కార్పొరేషన్ చైర్మన్లు, 4 ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని, కమలాపురం నియోజకవర్గంలో ముగ్గురు మండల అధ్యక్షులు, ఒక జెడ్పీటీసీ, తొమ్మిది ఎంపీటీసీలు, 12 మంది సర్పంచ్ పదవులను యాదవులకు ఇచ్చారని గుర్తు చేశారు. అంతకుముందు వారు శ్రీకృష్ణుని, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, యాదవ నాయకులు శివ యాదవ్, కళాయాదవ్, భాస్కర్ యాదవ్, గంగరాజుతోపాటు పలువురు యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

సాహితీ ధృవతార ఖమర్

- 80 ఏళ్ల వయస్సులోనూ మాతృభాష సేవ
- కవి,రచయితగా ఉర్దూ, హిందీ భాషల్లో రాణింపు



జీవిత సాఫల్య అవార్డును సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకుంటున్న ఖమర్‌అమీని

మదనపల్లె సిటీ: రాయలసీమ ఉర్దూ సాహిత్యంలో ఖమర్ అమీని అలియాస్ ఖమర్ హజరత్ అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. సాహితీ ప్రపంచంలో ధృవతార ఆయన. 80 ఏళ్ల వయస్సులోనూ మాతృభాషలైన ఉర్దూ, జాతీయ భాషలైనా హిందీలకు సేవలందిస్తున్నారు. ఆయన రాసిన ఎన్నో పుస్తకాలు, కవితా సంపుటాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించాయి. మైనార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉర్దూ అకాడమీ 2023 ఏడాదికి ఖమర్‌కు జీవిత సాఫల్య అవార్డు రాష్ట్ర సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో ఆయన రచనలు గురించి కథనం.

అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం దేవళం వీధిలో నివసిస్తున్న ఈయన ఉద్యోగ విరమణ చెందిన ఉపాధ్యాయుడు. అసలు పేరు బాబా ఫకృద్దీన్. కలం పేరు ఖమర్ అమీని. 22 ఏళ్ల పాటు ఉర్దూ ఉపాధ్యాయునిగా , 18 ఏళ్లు హిందీ ఉపాధ్యాయునిగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పని చేసి పదవీ విరమణ అనంతరం మదనపల్లెలో స్థిరపడ్డారు. 1954లో మొదట కవిత్వం రాయం ప్రారంభించిన అమీని ఇప్పటి వరకు వేలాది కవిత్వాలు రాశారు. ఆయన రాసిన 'అమ్మకు ఓ అక్షరం(మా)' అను కవితకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభించింది. ఆయన ప్రసిద్ధి చెందిన కడప పెద్ద దర్గాలో 30 సంవత్సరాలు సాహితీ సేవలు అందించారు. ఆయన రచించిన కవితలు ప్రఖ్యాత గాయకులు పంకజ్‌ఉదాస్, విఠల్‌రావు, అశోక్‌ఖోస్లాతో పాటు పలువురు ప్రసిద్ధ ఖవ్వాల్‌లు పాడారు.

ఖమర్‌అమీని రచించిన కవితల పుస్తకాలు

గుల్‌దస్తే, తవాఫే–గజల్, నాత్‌కీ అంజుమన్,కష్కోల్–ఏ–ఖల్బ్–ఓ–నజర్, ఇర్‌తెకాజ్–ఏ–అఫ్కార్,కష్కోల్–కరమ్

బిరుదులు: అనీస్–ఉస్–షోరా, నఖీబ్–ఉష్–షోరా

ప్రశంసలు: మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి ,మాజీ ప్రధాని ఐ.కె.గుజ్రాల్, ప్రముఖ గేయరచయిత సీ నారాయణరెడ్డిలచే పలు ప్రశంసలు అందుకున్నారు.

సాహితీ సేవకు వయస్సు అడ్డురాదు



సాహితీ సేవకు వయస్సు అడ్డంకి కారాదు. నాకు గుర్తింపునిచ్చిన భాష సేవకే జీవితాన్ని అంకితమిస్తున్నాను. ఊపిరి ఉన్నంత వరకు సాహితీ సేవలందిస్తాను. ఇప్పటివరకు వందలాది మంది శిష్యులను తీర్చిదిద్దాను.

–ఖమర్ అమీని, ప్రముఖ ఉర్దూ రచయిత

క్లుప్తంగా

10 మంది పేకాట రాయుళ్ల అరెస్టు



పేకాటరాయుళ్లతో సీఐ, ఎస్‌ఐ

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో పేకాట ఆడుతున్న 10 మందిని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక్కడ పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో టూ టౌన్ సీఐ ఇబ్రహీం, ఎస్‌ఐ రామకృష్ణలు సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 52,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మృతి చెందిన తుపాకుల సుబ్రమణ్యం

ఓబులవారిపల్లె : మండలంలోని కొర్లకుంట చెరువు సమీపంలో విద్యుత్ షాక్‌తో తుపాకుల సుబ్రమణ్యం (35) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు రైల్వేకోడూరు మండలం, బొజ్జవారిపల్లి పంచాయతీ, బంగ్లామిట్ట గ్రామానికి చెందిన సుబ్రమణ్యం శుక్రవారం రాత్రి తన బావమరిది ఎం.శివతో కలిసి కొర్లకుంట చెరువు వద్దకు చేపల వేటకు వెళ్లాడు. దారిలో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ తీగలు తీయడంతో తీగలు తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. గాయపడిన సుబ్రమణ్యంను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య ఉంది. రైల్వేకోడూరు పరిసర ప్రాంతాలలో సుబ్రమణ్యం ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చిన్నపెద్దయ్య తెలిపారు.

కన్న తల్లిని హతమార్చిన కూతురు



మృతి చెందిన యర్రక్క

వాల్మీకిపురం : కుటుంబ కలహాల నేపథ్యంలో కన్న తల్లిని హతమార్చిన సంఘటన వాల్మీకిపురం పట్టణం కొత్త ఇందిరమ్మ కాలనీలో చోటు చేసుకొంది. ఎస్‌ఐ నాగేశ్వరరావు కథనం మేరకు.. అనంతపురం జిల్లా కనేకల్లు మండలం హనకనహాళ్ నివాసి యర్రక్క (43) స్థానికంగా నివాసం ఉంటూ కూలిపనులు చేసుకునేది. కుటుంబ కలహాలతో ఆదివారం కూతురు నందిని, అల్లుడు శివరాంలు ఐరన్ రాడ్, కట్టెలతో కొట్టి యర్రక్కను హత్య చేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ నాగేశ్వర రావు సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం

- కీరసాగుపై పెరుగుతున్న ఆసక్తి
- మార్కెట్‌లో అధిక డిమాండ్
- రక్షిత వ్యవసాయం ద్వారా వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో సాగుచేస్తున్న విద్యార్థులు



షేడ్ నెట్‌లో సాగు చేస్తున్న కీర



వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో సాగులో ఉన్న కీర

ఓబులవారిపల్లె : ప్రస్తుతం ఏ పంట సాగు చేయాలన్నా అధిక దిగుబడులు, నిర్వహణ ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. కూలీల కొరత కూడా అధికంగా ఉంది. ఈ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి రైతులకు యూరోపియన్ కీర దోస సాగు చక్కటి ప్రత్యామ్నాయ పంట. తక్కువ ఖర్చుతో తక్కువ కాలంలో దిగుబడి సాధించడం ఈ పంట ప్రత్యేకత. వండకుండా తినే ఈ కూరగాయ పంటకు మార్కెట్లో డిమాండ్ ఉంది. ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. అధిక పీచు పదార్థం కల్గి ఉండటంతో పాటు బీ, కే విటమిన్స్, ఖనిజ లవణాలను శరీరానికి అందిస్తుంది. జీర్ణ శక్తి మెరుగుపరుస్తుంది. ఈ పంటను అనంతరాజుపేట వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రక్షిత వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి షేడ్ నెట్ కింద యూరోపియన్ కీర సాగు చేస్తున్నారు.

చదువులో భాగంగా..

డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిధిలోని అనంతరాజు పేట ఉద్యాన కళాశాలలో బీఎస్సీ ఉద్యాన కోర్సు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు చదువు సంపాదన, పని అనుభవ కార్యక్రమం కింద దీనిని సాగు చేస్తున్నారు. పంటలను స్వయంగా సాగు చేసి మెలకువలు నేర్చుకోవడం దీని ఉద్దేశం. 16 మంది విద్యార్థులు ప్రొటెక్టెడ్ కల్టివేషన్(రక్షిత వ్యవసాయ) పద్ధతులను ఎంచుకున్నారు. ఇందులో భాగంగా వారు షేడ్ నెట్, పాలీహౌస్‌లలో సాగు చేస్తున్నారు. వీరు మార్కెట్లో ఎంతో ఆదరణ ఉన్న కీర దోస సాగు చేస్తున్నారు.

ప్రత్యామ్నాయంగా కీర సాగు అనుకూలం

రైల్వేకోడూరు నియోజకవర్గం ఉద్యాన పంటలకు పేరు గాంచింది. రైతులు లక్షలాది రూపాయలు వెచ్చించి సాగు చేస్తున్న పంటలు కోత దశలో వాతావరణం, మార్కెట్ ధరలు, చీడపీడలు, తదితర వాటి వల్ల రైతులకు ప్రతి ఏడాది నష్టం వాటిల్లుతుంది. దోస, కర్బూజా పంటలు సాగు చేస్తున్న వాటికి వైరస్ ఎక్కువగా సోకుతుండడంతో మందుల ఖర్చులకే ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. రైతులకు కీర సాగు చేయడం ద్వారా ఖర్చు తక్కువతో పాటు మంచి ఫలితాలు సాధించవచ్చు.

సాగు పద్ధతి..

ఈ పంటకు మంచి నీటి పారుదల సౌకర్యంతో పాటు వెచ్చని వాతావరణం అవసరం. పంట సాగుకు 15 రోజుల ముందుగా నారును సిద్ధం చేసుకోవాలి. ఎకరానికి 1 నుంచి 1.4 కిలోల విత్తనాలు అవసరం. రెండు సాళ్ల మధ్య 1.5 నుంచి 2.5 మీటర్ల వరుసలో రెండు పాదుల మధ్య 0.5 నుంచి 0.75 మీటర్ల దూరం అవసరం. నారు వేశాక 7, 8 కణుపుల దగ్గర పార్శ్వ కొమ్మలను, పువ్వులు, టెండ్రిల్స్ తొలగించడం ముఖ్యం. అన్ని పార్శ్వ కొమ్మలను తీసివేయాలి. ఒకే కాండం ఉండేలా చూసుకోవాలి. పెరుగుతున్న మొక్కలకు గొడుగు పద్ధతి లేదా 'వీ' పద్ధతిలో ఊతమివ్వాలి. కాండాన్ని 6.5 నుంచి 7 అడుగులు పెరిగాక తలలను తుంచి వేస్తే రెండు రెమ్మలు వస్తాయి. వాటిని ఇరువైపులకు వేలాడ దీయాలి. ఈ పంటలో మంచి దిగుబడి కావాలంటే నీటి పారుదల, నిర్వహణ ఎంతో అవసరం. కీర దోస నాటిన 30 నుంచి 35 రోజుల తర్వాత కోత ప్రారంభమవుతుంది. ఉద్యాన విద్యార్థులు రెండు రకాల కీరదోస సాగు చేస్తున్నారు.

తక్కువ పెట్టుబడి..

కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన సీడ్‌లెస్ కీరదోస సాగు చేస్తున్నారు. 300 చదరపు మీటర్ల స్థలంలో సాగుకు 500 రూపాయలు విత్తనాలకు ఖర్చు అవుతుంది. ఈ పంట సాగు చేసిన 30 నుంచి 40 రోజుల తర్వాత 240 గ్రాముల బరువున్న కీరదోస కాయ దిగుబడిగా వస్తుంది. 7 రోజుల పాటు నిల్వ చేయవచ్చు. 10 సెంట్ల స్థలంలో సాగు చేస్తే 3 -5 టన్నుల దిగుబడి పొందవచ్చు. అలాగే పూసా పార్థినోకార్పిక్ దోస రకం పంట సాగు ద్వారా 40 నుంచి 45 రోజుల్లో పంట మొదటి కోతకు వస్తుంది. 150 గ్రాముల బరువున్న కీర దోస కాయలు వస్తాయి.

ఈ పద్ధతి మేలైనది



రక్షిత పద్ధతిలో సాగు చేసే యూరోపియన్ కీరదోసకి పరాగ సంపర్కంతో సంబంధం లేకుండా.. ప్రతి గెనుపుకి కాయ వస్తుంది. మామూలు పద్ధతితో పోల్చితే దిగుబడి రెట్టింపు వస్తుంది. డ్రిప్, ఫర్టిగేషన్ పద్ధతిలో విద్యార్థులకు మెలకువలు నేర్పుతున్నాము.

- ప్రొఫెసర్ పి.శ్యాంసుందర్ రెడ్డి, కూరగాయల విభాగం

ఎంతో నేర్చుకున్నాం



కళాశాలలో క్షేత్ర అనుభవ కార్యక్రమం ఎంతో బాగుంది. ఎత్తులో మడులలో సాగు చేస్తున్నాం. డ్రిప్, ఫర్టిగేషన్ పద్ధతి అనుసరిస్తున్నాం. ఈ పంటసాగు ద్వారా అనేక మెలకువలు తెలిశాయి.

- కె.తేజస్విని, విద్యార్థిని

నలుగురికి ఉపాధి కల్పిస్తా..



నేను కళాశాలలో ఐసీఏఆర్ కోటాలో అడ్మిషన్ పొందాను. ఇక్కడి పంటల సాగు ఆసక్తికరంగా ఉంది. ఇందులో షేడ్‌నెట్‌లో కీరదోస పంట సాగులో భాగమయ్యాను. ప్రతి రోజు పంట పెరుగుదల గమనిస్తూ అనేక విషయాలు నేర్చుకున్నాను. కోర్సు ముగిశాక సొంతంగా పంట సాగు చేస్తూ నలుగురికి ఉపాధి కల్పిస్తాను.

- ఐరిన్ రోజ్, విద్యార్థిని

మార్కెట్లో డిమాండ్ ఉంది



రాబోయే వేసవిలో డిమాండ్ అధికంగా ఉంటుంది. రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తే రెట్టింపు లాభాలు వస్తాయి. ఈ పంట సాగుద్వారా అనేక క్షేత్ర సమస్యలు తెలిసి వచ్చాయి.

- పి.లోకేశ్వరరెడ్డి, విద్యార్థి

రక్షిత సాగు పద్ధతులు పాటిస్తా



కోర్సులో భాగంగా నేర్చుకున్న రక్షిత సాగు పద్ధతులను టమాట, క్యాప్సికమ్ పంటలలో అనుసరించవచ్చు. నేను కోర్సు అనంతరం ఈ పద్ధతులు పాటించడంతో పాటు రైతులను శిక్షణ ఇవ్వాలనుకుంటున్నాను.

- జి.సాయితేజ, విద్యార్థి

నిత్య సహాయకారిణి లూర్దుమాత



దైవ సందేశం అందజేస్తున్న గురువు

కడప కల్చరల్ : లూర్దుమాత నిత్య సహాయకారిణి అని ప్రార్థించిన వారందరికీ ఆమె సాయం అందజేస్తుందని అమెరికాకు చెందిన పాస్టర్ ఆకుల ప్రసాద్, గుడిమె జేసుదాస్ అన్నారు. స్థానిక మరియాపురంలో జరుగుతున్న లూర్దుమాత నవదిన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మూడవరోజు రెవరెండ్ ఫాదర్ గుడిమె జేసుదాసు దివ్య బలిపూజ సమర్పించగా, ఆకుల ప్రసాద్ సందేశాన్ని అందజేశారు. సూర్యునికి వెలుగును పంచడమే తెలిసినట్లు లూర్దుమాతకు సాయం చేయడమే తెలుసని, ఆమెను నమ్మిన విశ్వాసులు తండోపతండాలుగా వచ్చి ఆరాధిస్తున్నారని తెలిపారు. మనషులను నమ్మిన వారికి సాయం అందడం సందేహమేనని, కానీ లూర్దుమాతను అర్థిస్తే తప్పక సాయం లభిస్తుందని తెలిపారు. ఆమె ద్వారా మీరు పొందిన సహాయాన్ని అందరికీ తెలుపాలని, వారు కూడా సాయం పొందేందుకు మార్గదర్శనం చేయాలని సూచించారు. తొలుత కడప దండుపేటకు చెందిన విశ్వాసులు ప్రార్థనా వేదికను కనుల పండువగా అలంకరించారు. అలంకరించిన తేరులో మరియమాత ప్రతిరూపాన్ని ఉంచి మరియాపురం వీధుల ద్వారా ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ సాగారు. కార్యక్రమంలో విచారణ గురువులు, విశ్వాసులు పాల్గొన్నారు.



ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

బొలెరో వాహనం వితరణ



బొలెరో వాహన తాళాలను సీఐకు అందజేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఖలీల్‌సొదాగర్

పులివెందుల రూరల్ : తుమ్మలపల్లెలోని యురేనియం ప్రాజెక్టులో ఉన్న ఎస్ఎమ్ఎస్ కంపెనీ ఆధ్వర్యంలో బొలెరో వాహనాన్ని ఇడుపుల పాయలోని ఆర్‌కే వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు వితరణగా అందించారు. ఆదివారం పట్టణంలోని రోటరీపురం సమీపంలో కల్యాణ మండపం వద్ద కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డి, ఎస్ఎమ్ఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ ఖలీల్ సొదాగర్, వేముల మండల వైఎస్సార్ సీపీ నాయకుడు రామలింగాలరెడ్డిలు వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్ఎమ్ఎస్ కంపెనీ వారు ఇచ్చిన వాహనాన్ని ఆర్‌కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సీఐకి అందించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎమ్ఎస్ కంపెనీ చేస్తున్న సేవలను కొనియాడారు. కంపెనీలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రుణం చెల్లించలేదని ఆత్మహత్యాయత్నం

మదనపల్లె : తాను ఇప్పించిన రుణం చెల్లించకపోవడంతో పాటు, తనపై దాడి చేయడంతో మనస్థాపం చెంది, వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆదివారం మదనపల్లె లో జరిగింది. పట్టణంలోని ఎగువ కురవంకకు చెందిన తిరుపాల్ నాయక్ భార్య తిరుపాలమ్మ (42), స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉంటోంది. తిరుపాలమ్మ సుమారు పది లక్షల రూపాయల వరకు స్వరూప రాణికి అప్పుగా ఇచ్చింది. అప్పు సక్రమంగా చెల్లించకపోవడంతో, తిరుపాలమ్మ ఆమెను అప్పు చెల్లించాల్సిందిగా నిలదీసింది. స్వరూప రాణి అప్పు చెల్లించకపోగా దాడికి పాల్పడింది. దీంతో మనస్థాపం చెందిన తిరుపాలమ్మ ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తదితరులు



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి



కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సమక్షంలో 70 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

వేంపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పేదల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎస్సీ కాలనీ, రాజీవ్ కాలనీలలో 70 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం మండల కన్వీనర్ జయరాములు ఆధ్వర్యంలో ఆంజనేయులు, ముద్దిద, గంగన్న, మనోహర, గంగులయ్య, శ్రీనివాసులు, శ్రీరాములు, కొండలపల్లె రాముడు, పడదుర్తి బాలు, వై.రమణ, మురళీ, సురేంద్ర, నారాయణ, హరితో పాటు 55 కుటుంబాలతో పాటు, వార్డు మెంబర్ షామీర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన భాస్కర్‌రెడ్డి, చాన్‌బాషా, మణికంఠ, మనోహర, బుజ్జిలతో పాటు 15 కుటుంబాల వారికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి వచ్చిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుపరి పాలన అందిస్తున్నారన్నారు. సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్లుగా చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను, అక్క చెల్లెమ్మలను, రైతులను మోసం చేశారన్నారు. అందుకే పార్టీ మారి వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవి కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంలో 40 కుటుంబాలు..

కొండాపురం : ఇందిరమ్మ కాలనీకి చెందిన 40 కుటుంబాల వారు ఆదివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శివన్న, నాగన్న, మారన్న, అంజిలతో పాటు 40 కుటుంబాల వారికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించాడని కొనియాడారు. ఈ పథకాలకు ఆకర్షితులమై తాము వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, కొండా వాసుదేవరెడ్డి, రామాంజులరెడ్డి, చోటు, క్రిష్ణయ్య, ప్రవీణ్‌యాదవ్, అల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం సమక్షంలో 50 కుటుంబాలు..

కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ నుంచి 50 కుటుంబాల వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం రాత్రి స్థానిక 37వ డివిజన్‌లో జరిగిన గడపకు గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా, ఆయన సోదరుడు ఎస్‌బీ అహ్మద్‌బాషాలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ. 2.60 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజల ఖాతాలకు నేరుగా జమ చేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పచ్చి అబద్ధాలు మాట్లాడే చంద్రబాబుకు ఎంతో తేడా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి వైఎస్సార్ సీపీలో చేరేందుకు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. పార్టీలో చేరిన వారిలో సజ్జాద్, బాబా, షర్ఫుద్దీన్, మహమ్మద్‌గౌస్, ఫయాజ్, మెహరాజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవశకం

వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా లభించని సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష ద్వారా సత్వరమే అందుతున్నాయి. దయనీయ స్థితిలో ఉన్న సర్కారు బడుల రూపురేఖలు నాడు–నేడుతో ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. సొంతంగా సెంటు స్థలం కొనే స్థోమత లేక.. అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న పేదల సొంతింటి కల సాకారమవుతోంది. వెరసి పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్

ఉచితంగానే ధ్రువీకరణ పత్రాలు



జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగానే ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మా పిల్లలు ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదువుతున్నారు. గతంలో ఇన్‌కం, క్యాస్ట్ తదితర పత్రాలు పొందాలంటే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగేవాళ్లం. వ్యయ ప్రయాసల కోర్చే వాళ్లం. ఈ ప్రభుత్వంలో వలంటీర్లే ఇంటి వద్దకు వచ్చి వారే దరఖాస్తు చేసి ఉచితంగా ఇంటికి క్యాస్ట్, ఇన్‌కం తదితర పత్రాలు తెచ్చి ఇచ్చారు. జగనన్నకు కృతజ్ఞతలు.

-రహమత్ అలీ, కమలాపురం

సొంతింటి కల సాకారం



నాకు వితంతు పింఛన్‌తోపాటు అమ్మఒడి అందుతోంది. మేము పూరి గుడిసెలో ఉండి గ్రామాల వెంబడి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నా చిరకాల స్వప్నమైన సొంతింటి నిర్మాణం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని నెరవేరింది. ఎంతో ఆనందంగా ఉంది. దీనికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటా..

- శెట్టి రమాదేవి, సింహాద్రిపురం

జగనన్న గోరు ముద్దతో పౌష్టికాహారం



జగనన్న గోరుముద్ద భోజనం తింటున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్దతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యత లేకుండా ఉండేది. అన్నం, పప్పు, వారానికి మూడు రోజులు గుడ్లు, మూడు రోజులు అరటిపండ్లు అందించేవారు. టీడీపీ పాలనలో ప్రభుత్వ పాఠశాలలో మొక్కుబడిగా మధ్యాహ్న భోజన పథకం అమలయ్యేది. అయితే జగన్ సీఎం అయిన తర్వాత పేద విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మెనూను పూర్తిగా మార్చివేసి పౌష్టికాహారానికి ప్రాధాన్యత ఇచ్చారు. జగనన్న గోరుముద్ద పేరుతో రోజుకు ఒక ప్రత్యేక వంటతో విద్యార్థులు ఇష్టంగా తినేలా మార్పులు చేశారు. వెజిటబుల్ రైస్, లెమన్‌రైస్, పులిహోర, టమాటా బాత్, బెల్లంఅన్నం, వైట్‌రైస్, పప్పు, కర్రీ తదితర వాటితో పాటు వారానికి 5 రోజులు గుడ్లు, మూడు రోజులు చెక్కీలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నారు. ఇంటిలో కూడా ఇంత మంచి రుచికరమైన భోజనం దొరకదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాంపౌండ్ కూల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు

మదనపల్లె : కొనుగోలు చేసిన భూమిలో నిర్మించుకున్న కాంపౌండ్ వాల్‌ను సంబంధం లేని వ్యక్తులు దౌర్జన్యంగా కూల్చివేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆదివారం జరిగింది. పట్టణంలోని వీవర్స్‌కాలనీకి చెందిన నాగిరెడ్డి ఎస్‌బీఐ కాలనీ సర్వే నంబర్.400/1లో 50 సెంట్లు, 402లో 30 సెంట్లు మొత్తం 80 సెంట్లు భూమిని కప్పల వెంకటప్ప ఏకైక కుమార్తె రెడ్డెమ్మ వద్ద కొనుగోలు చేశానన్నారు. కొనుగోలు చేసిన భూమిని సర్వేయర్ సహాయంతో హద్దులు చూపించుకుని, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇదిలాఉంటే.. ఈ స్థలానికి ఏమాత్రం సంబంధం లేని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా భూమిలోకి ప్రవేశించి, కాంపౌండ్ వాల్‌ను ధ్వంసం చేయడంతో పాటు భయభ్రాంతులకు గురిచేశారన్నారు. గతంలో ఓ సారి ఇదే స్థలానికి సంబంధించి డీఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు సర్వే చేయించి, స్వాధీనం చేసుకోవాలని చెప్పిన మేరకు అలాగే నడుచుకున్నామన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం జరిగేటప్పుడు అభ్యంతరం తెలపని వ్యక్తులు ఆ తర్వాత కూల్చేయడం తగదన్నారు.